క్లుప్తంగా

15న ఆచార్య రోణంకి జయంతి

టెక్కలి: బహు భాషా కోవిదుడు ఆచార్య రోణంకి అప్పలస్వామి జయంతి సందర్భంగా ఈ నెల 15న టెక్కలిలో సాహిత్య సాంస్కృతిక సమాఖ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బి.అయ్యబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఉదయం 9 గంటల నుంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

వైఎస్సార్ సీపీ నేతల పరామర్శ



కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: పోలేరు పంచాయతీ గంగాధరపురం గ్రామానికి చెందిన నర్తు కుమారస్వామి ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి గురువారం పరామర్శించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వి.మృత్యుంజయరావు, జేసీఎస్ కన్వీనర్ కె.సురేష్, నేతలు లద్దుకేశవ పాత్రో, బి.తిరుపతిరావు, జి. గోపాల్, డి.మోహనరావు, ఎస్.బాలరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల వితరణ



విద్యార్థులతో నిర్వాహకులు

కవిటి: మండలంలోని ఇద్దివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 60 జతల దుస్తులను సేవాభారతి ప్రతినిధి తెప్పల రవి గురువారం అందజేశారు. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఆర్.ఎస్.ఎం.తనూజ, ఎస్‌ఎంజీ చైర్మన్ బెందాళం శాంతమూర్తి, ఉపాధ్యాయులు బి.అప్పలనరసమ్మ, బెండి కళ్యాణి, ఫాతిమా బేగం, బి.తేజ, ఎల్.మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

కంచమ్మ ఆలయానికి విరాళం

కంచిలి: మండల కేంద్రం కంచిలిలో కొలువై ఉన్న కంచమ్మతల్లి అమ్మవారి ఆలయం అభివృద్ధి కోసం మాజీ సర్పంచ్ తిలోత్తమ నాయక్‌-తరిణి నాయక్ దంపతులు మనవడు సోమనాథ్ నాయక్ పేరిట రూ.41వేలు విరాళాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు వంకల సోమేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు జగదీష్ పట్నాయక్, సభ్యులు ఎర్ర ప్రవీణ్, గుడియా శ్రీను, కరుమోజు శ్రీనివాసరావు, సాహుకారి సంతోష్, కాయ రామారావు, వాశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



పౌష్టికాహారం అందజేస్తున్న ఉలాల భారతిదివ్య

ఇచ్ఛాపురం: పౌష్టికాహారంతో గర్భిణులకు, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య అన్నారు. మున్సిపాలిటీ 16వ వార్డులో గురువారం పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా బాలింతలకు, గుడ్లు పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీడీపీఓ నాగరాణి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

కాశీబుగ్గ: టెక్కలిపట్నం పంచాయతీ మోదుగులపుట్టి గ్రామానికి చెందిన అవుగాన ధర్మారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మండల రైతు సంఘ అధ్యక్షుడు అవుగాన షణ్ముఖరావు, బాలకృష్ణ, తిరుపతిరావు, గాలి కృష్ణారావు, డి. సంతోష్, ఎ.దశరథ, జి.కృష్ణారావు పాల్గొన్నారు.

కాపుతెంబూరులో వైద్య శిబిరం

నందిగాం: మండలంలోని కాపుతెంబూరులో గురువారం కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్‌సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ కల్పన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పోలాకి మోహనరావు, నాయకులు కొల్లి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

• అల్లుకున్న నిర్లక్ష్యం



టెక్కలి పంచాయతీ కార్యాలయం సమీపంలో జూనియర్ కళాశాల ఆవరణలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పొదలు, తీగలు అల్లుకున్నాయి. దీంతో తరచూ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు, విద్యార్థులు కోరుతున్నారు. – టెక్కలి రూరల్



• 'మత్తు'తో జీవితం నాశనం

పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా ఇచ్ఛాపురం కేజీబీవీలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించి విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞచేయించారు. కేజీబీవీ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. – ఇచ్ఛాపురం

• పొంచి ఉన్న ముప్పు

తేలుకుంచి గ్రామంలో జనావాసాల మధ్య ఉన్న రక్షిత మంచి నీటి పథకం శిథిలావస్థకు చేరింది. పిల్లర్లు పటుత్వం కోల్పోయి ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. చిన్నారులు ట్యాంకు కిందే నిత్యం ఆడుతుంటారు. అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే ట్యాంకును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. – ఇచ్ఛాపురం రూరల్



దాతలు దిగివచ్చిన వేళ!

- సేవా కార్యక్రమాలకు ముందుకొస్తున్న వాకర్స్
- ముత్యాలమ్మ కోనేరు వద్ద 57.. ఎర్రచెరువు గట్టుపై 26 బెంచీలు ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

కాశీబుగ్గ: సేవా కార్యక్రమాల్లో పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన పలువురు వాకర్లు ముందుకొస్తున్నారు. చెరువులను శుభ్రం చేయించడంతో పాటు కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో ముత్యాలమ్మ కోనేరు (నెహ్రూ పార్క్) వద్ద వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహాయంతో 57 సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. ఇక్కడికి వ్యాయామం చేసేందుకు, వాకింగ్ కోసం వివిధ వర్గాల వారు నిత్యం వస్తుంటారు. చెరువు వద్ద ఆహ్లాదకర వాతావరణం ఉండటంతో స్థానికుల విన్నపం మేరకు ఇటీవల బెంచీలు ఏర్పాటు చేశారు. అదే విధంగా దాతలు, పురుషోత్తపురం వాసులు కలిసి ఎర్ర చెరువులో పూడికలు తొలగించి 26 సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు.



ఎర్రచెరువు గట్టుపై బెంచీలు



ముత్యాలమ్మ కోనేరు వద్ద ఏర్పాటు చేసిన బెంచీలు

అందరి సహకారంతో..



ముత్యాలమ్మ కోనేరు వద్దకు ఆహ్లాదం కోసం నిత్యం జనాలు వస్తుంటారు. వీరు కూర్చునేందుకు దాతల సహకారంతో 57 బెంచీలు ఏర్పాటు చేశాం. ఇందుకు సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు.

– దడియాల నరసింహమూర్తి, వాకర్స్ ప్రతినిధి, పలాస–కాశీబుగ్గ

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కమిటీ సభ్యులు

వజ్రపుకొత్తూరు రూరల్: వినాయక నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా డోకులపాడులో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీల్లో గరుడబద్రలోని శ్రీ గాయిత్రి పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. బాతుపురం హైస్కూల్ జట్టు ద్వితీయ, డోకులపాడు హైస్కూల్ జట్టు తృతీయ స్థానాలు సాధించాయి. వీరికి ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు నగదు బహుమతులు అందజేశారు. సైనిక సేవాదళ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డి సరిత కరుణకర్, ఎంపీటీసీ కొయిరి భాగ్యలక్ష్మి ఢిల్లేశ్వరరావు, రంజిత్, గిరిబాబు, పాపారావు, జోగారావు, యుగంధర్, తెప్పల వాసుదేవరావు, పి.మోహన్, దేవమ్మ, రాధమ్మ, ఉష తదితరులు పాల్గొన్నారు.

కూటమి హామీలు నెరవేర్చాలి



సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

టెక్కలి: ఎన్నికల సమయంలో కూటమి నాయకులు రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని రైతు సంఘం నాయకులు బి.వాసుదేవరావు, బి.మల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం టెక్కలి మండలం లింగాలవలస గ్రామ సచివాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. పెట్టుబడి సాయం రూ.20 వేలతో పాటు పెండింగ్ సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు మంజూరు చేయాలని, లింగాలవలస సమీపంలో కాట్రగడ రిజర్వాయర్ పూర్తి చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్.ఉమాపతి, సీపీఎం నాయకులు ఎన్.షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

వినాయక లడ్డూల వేలం

ఇచ్ఛాపురం రూరల్: కేశుపురం ఎస్సీ వీధిలో వినాయక మంపడం వద్ద లడ్డూ వేలం వేయగా అదే గ్రామానికి చెందిన బాగ మోహనరావు దంపతులు రూ.70వేలకు దక్కించుకున్నారని కమిటీ సభ్యులు తెలిపారు.

నందిగాం: కణితూరు కాలనీలోని వినాయక మండపం వద్ద నిర్వహించిన వేలం పాటలో వినాయక లడ్డూను గ్రామానికి చెందిన పేరాడ దిలీప్ రూ.63 వేలకు దక్కించుకున్నారు.

కవిటి: డి.గొనపపుట్టుగలో ప్రతిభ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద పెద్ద లడ్డూ, 15 తులాల వెండిని చిన్న కొజ్జిరి గ్రామానికి చెందిన గొనప బాలరాజు దంపతులు రూ.1,40,100కు దక్కించుకున్నారు. చిన్న లడ్డూను చిన్న కొజ్జిరి గ్రామానికి చెందిన గొనప చాణిక్య దంపతులు రూ.35,100 దక్కించుకున్నారు. కార్యక్రమంలో విగ్రహ దాత గొనప అరవింద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నందిగాం: మండలంలోని దేవుపురం ఫీడర్‌లో జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నందున శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తురకులకోట, జడ్యాడ, బడగాం, దేవుపురం, భోరుబద్ర, కాపు తెంబూరు, లవునిపల్లి, వజ్జీలపేట, సింగుపురం తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఈఈ జి.శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఇచ్ఛాపురం రూరల్/ఇచ్ఛాపురం: మండల పరిధిలోని బిర్లంగి, తోటూరు, సైదాలపుట్టుగ, బొడ్డబడ గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ జి.ప్రసాదరావు తెలిపారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు



క్రీడల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ

టెక్కలి: క్రీడలతో శారీరక, మానసిన దృఢత్వం ఏర్పడుతుందని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ అన్నారు. కళాశాల మైదానంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక లు, గ్రిగ్స్ పోటీలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో స్నేహపూర్వకమైన పోటీతత్వం ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓలు డి.తులసీరెడ్డి, డి.చిన్నారావు, క్రీడల ఇన్‌చార్జి బి.నారాయణరావు, కె.కె.రామిరెడ్డి, పీఈటీలు ఆదిశేషు, సూర్యకాంతం, జగ్గమ్మ, లక్ష్మణరావు, వెంకటరమణ, రీతీసోనా, ఢిల్లేశ్వరి, నీలయ్య, జగదీష్, రమేష్, ఇంద్రాణి, గిరిబాబు,శ్యామ్, మీనాక్షి,కె.రఘునాథరావు పాల్గొన్నారు.

మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు

సోంపేట: మండలంలో ఆలస్యంగా వరినాట్లు వేస్తున్న రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలని వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి అన్నారు. గొల్లూరు, ఉప్పలాం, సిరిమామిడి పంచాయతీల పరిధిలోని పొలాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారు చివర్లు 10 సెంటీమీటర్లు తుంచి నాట్లు వేసుకోవాలన్నారు. చదరపు మీటరుకు 44 మొనలు నాటుకోవాలని, మొనకు 8 నుంచి 10 మొక్కలు ఉండాలని సూచించారు. ఎకరాకు 15 కిలోల పొటాష్, 25 కిలోల డీఏపీ, 25 కిలోల యూరియా వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయాధికారి

మాజీ మంత్రి సీదిరి పరామర్శ



ఢిల్లీరావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: మందస మండలం మకరజోలలో వాయిలాపల్లి ఢిల్లీరావు, నల్ల సరస్వతి, లింబుగాంలో నర్తు దుర్గయ్య, మండల దాలమ్మ, బహడపల్లిలో సాలిన జోగారావు కుటుంబాలను మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గురువారం పరామర్శించారు. ఎంపీపీ డొక్కరి దానయ్య పాల్గొన్నారు.

జిల్లేడు ద్రావణంతో తెగుళ్ల నివారణ



కంచిలి: తయారీని వివరిస్తున్న శివానందం

కంచిలి/ఇచ్ఛాపురం రూరల్: జిల్లేడు ద్రావణంతో సాగు చేస్తే తెగుళ్ల నుంచి రక్షణ పొందవచ్చని ప్రకృతి వ్యవసాయ విధానం మండల యాంకర్ టి.శివానందం అన్నారు. కేసర పడ గ్రామంలో జిల్లేడు ద్రావణం తయారీ, ఉపయోగాలపై గురువారం రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు, లీడ్ ఫార్మర్స్, వీఈఈ బి.సాయిప్రసన్న, ఐసీఆర్‌పీ రోహిణి, బి.పుష్పలత, జి.భవాని పాల్గొన్నారు. ఇచ్ఛాపురం మండలం పాయితారిలో ప్రకృతి వ్యవసాయం అధికారి శివాజీ నీమాస్త్రం తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది సంజీవ్, చిట్టిబాబు, కుమారీ పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతికి సంతాపం

కోటబొమ్మాళి/కంచిలి : సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి మృతి చెందడం బాధాకరమని కోటబొమ్మాళి – సంతబొమ్మాళి యూటీఎఫ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఎంఈఓ కార్యాలయంలో సీతారాం చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గొండు నారాయణరావు, మెండ గోవిందరావు, వై.వాసుదేవరావు పాల్గొన్నారు. సీతారాం ఏచూరి మృతి పట్ల కంచిలి మండల సామాజిక కార్యకర్త మాదిన మార్కండేయులు సంతాపం తెలియజేశారు.



సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు



పి.నాగయ్య(ఫైల్)

కాశీబుగ్గ: పలాస మండలం చినంచల గ్రామానికి చెందిన పొట్నూరు నాగయ్య కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పొట్నూరు రాజేష్ గురువారం కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం నుంచి కనిపించడం లేదని పేర్కొన్నారు. వివరాలు తెలిసిన వారు 9666625506 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. ఏఎస్‌ఐ సంజీవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

17 నుంచి స్వచ్ఛత కార్యక్రమాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటరమణ

సోంపేట: మండలంలో అన్ని పంచాయతీల్లో ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ ఆదేశించారు. సోంపేట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పర్చాలన్నారు. సమావేశంలో ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వర్లు, ఎస్‌బీఎం కోఆర్డినేటర్ ఎం.శంకరరావు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలని వినతి

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, సాగునీటి చెరువుల్లో ఆక్రమణలు అడ్డుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ యాదవ్ కోరారు. ఈ మేరకు గురువారం పలాస ఆర్డీఓ భరత్‌నాయక్‌కు వినతిపత్రం అందించారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలోని ఎర్ర చెరువు, రాధాకాంత్‌సాగరం, జగన్నాథసాగరంలో ఆక్రమణలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో పత్రి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గోతులు పూడ్చిన ఆటో డ్రైవర్లు

కంచిలి: మండల కేంద్రం కంచిలి మెయిన్‌రోడ్డులో ఏర్పడిన గోతుల్ని స్థానిక కంచమ్మతల్లి ఆటో యూనియన్ సభ్యులు తాత్కాలికంగా పూడ్చారు. రోడ్డు గోతులుగా మారినా అధికారులు పట్టించుకోకపోవడంతో డ్రైవర్లు ముందుకొచ్చి పూడ్చివేత పనులు చేపట్టారు. స్థానికులు హర్షం వ్యక్తంచేశారు.

ఆకట్టుకున్న జానపద ప్రదర్శన



కాశీబుగ్గ: మందస మండలం బహడపల్లిలో వినాయక ఉత్సవాల్లో భాగంగా జానపద ప్రదర్శన నిర్వహించారు. జముఖ గాయకుడు బోనెల అసిరయ్య సినీ నటుడు అమ్మ రామకృష్ణతో కలిసి పల్లెపాటలు పాడి అలరించారు. జోగారావు మాస్టారు ఆధ్వర్యంలో పలు వేషధారణలు ఆకట్టుకున్నాయి.

ఘనంగా అఖండ దీపారాధన



దీపాలు వెలిగిస్తున్న ఎస్‌ఐ జి.రాజేష్, భక్తులు

కంచిలి: మండల కేంద్రం మఠం కంచిలిలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం అఖండ దీపారాధ నిర్వహించారు.

సోలార్ రూఫ్‌టాప్‌లపై అవగాహన

వజ్రపుకొత్తూరు: ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజనలో భాగంగా సోలార్ రూఫ్ టాప్‌లను ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ డీఈ పి.యోగేశ్వరరావు అన్నారు. పెద్దమురహరిపురంలో సర్పంచ్ గొరకల వసంతరావు అధ్యక్షతన స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడీఈ ఐ.కృష్ణమూర్తి, ఏఈ జి.వి.రమణ, మాజీ సర్పంచ్ పిరియా శివప్రసాద్, కొమరల్తాడ సర్పంచ్ చింత రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

కుర్చీల వితరణ

నందిగాం: మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలల్లో ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు, ఎంటీఎస్ టీచర్లు నందిగాం మండల మానవ వనరుల కేంద్రానికి గురువారం ఎనిమిది కుర్చీలు బహూకరించారు. దాతలకు ఎంఈఓ–2 చిన్నారావు అభినందనలు తెలిపారు.

14న జాతీయ ట్రైబల్ కమిషన్ పర్యటన

టెక్కలి: జాతీయ ట్రైబల్ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సాయిన్ ఈ నెల 14న జిల్లాలో చేపట్టనున్న పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జె.పరమేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. పాతపట్నం, మెళియాపుట్టి, జలుమూరు మండలాల్లోని గిరిజన గ్రామాల్లో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకుంటారని పేర్కొన్నారు. గిరిజన సంఘాల ప్రతినిధులంతా హాజరు కావాలని కోరారు.

ఎంటీఎస్ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలి

వజ్రపుకొత్తూరు రూరల్/పలాస: గత ప్రభుత్వ హయాంలో ఎంటీఎస్ పద్ధతిలో నియమితులైన 1998, 2008 డీఎస్సీ బ్యాచ్ ఉపాధ్యాయుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర సభ్యుడు గొండు మధుసూదనరావు కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

మృతుడి కుటుంబానికి సాయం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 3వ వార్డు పెంటిపద్ర గిరిజన గ్రామానికి చెందిన సవర ప్రసాద్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి దాతలు రూ.25 వేలను గురువారం సాయంగా అందించారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, భీమారావు, మోహనరావు, రాజగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే జరిమానా

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే తప్పవని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రకుమార్ హెచ్చరించాన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. 8.5 కేజీల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని, మూడు దుకాణాల యజమానులకు రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించారు.

మెడికల్ వేస్ట్ విభాగం ఏర్పాటుకు స్థల పరిశీలన

టెక్కలి: టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం, బయో మెడికల్ వేస్ట్ విభాగం నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని గురువారం ఏపీఎంఎస్‌ఐడీసీ అధికారులు పరిశీలించారు. ఆసుపత్రి ప్రాంగణానికి ఆనుకుని కొంత ఆక్రమణలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించడంతో, రెవెన్యూ అధికారులతో సర్వే చేయించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. వీరితో పాటు వైద్యుడు కె.లక్ష్మణరావు, స్థానిక నాయకుడు బి.శేషగిరి ఉన్నారు.

మామపై అల్లుడు దాడి

కాశీబుగ్గ: పలాస అన్నపూర్ణ ఆశ్రమ వీధికి చెందిన శంకరరావుపై అల్లుడు రమేష్ దాడికి పాల్పడ్డాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో తనపై దాడి చేశాడని బాధితుడు శంకరరావు గురువారం కాశీబుగ్గ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేశామని సీఐ మోహనరావు తెలిపారు.

రెంటికోటలో కొట్లాట

కాశీబుగ్గ: పలాస మండలం రెంటికోట గ్రామంలో గురువారం కొట్లాట జరిగింది. పాత కక్షల నేపథ్యంలో రఘునాథ్ నాయకోపై అదే గ్రామానికి చెందినపొద్దునో ఉమాపతి, పొద్దునో పూర్ణ, పొద్దునో తురా దాడికి పాల్పడ్డారని బాధిత కుటుంబ సభ్యులు కాశీబుగ్గ పోలీసులను ఆశ్రయించారు. సీఐ మోహనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్టోబర్‌లో ఏపీటీఎఫ్ మహాసభలు

ఇచ్ఛాపురం: అక్టోబర్‌లో జరగనున్న ఏపీటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలని సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు అనంతాచార్యులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఇచ్ఛాపురం ప్రభుత్వోన్నత పాఠశాల ఆవరణలో మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విశ్వనాథం, ఉమామహేశ్వరరావు, సూర్యం, పి.శంకర్, ఉమాశంకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

టంకోధర మృతికి సంతాపం

కాశీబుగ్గ: కామ్రేడ్ టంకోధర మృతి తీరని లోటు అని వక్తలు పేర్కొన్నారు. పలాసలో గురువారం వజ్రపుకొత్తూరు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో టంకోధర సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు టెంకచలపతిరావు, నానుబాల ప్రభాకరరావు, మామిడి భుజంగరావు, కలిశెట్టి నాగేశ్వరరావు, గున్న సుభాష్, సురేష్, శనల్లా నాగేశ్వరరావు, కూర్మాపు ప్రసాదరావు, గొండు మధుసూదనరావు పాల్గొన్నారు.